# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**బాలానగర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని హేమాజీపూర్ గ్రామంలో గురువారం ఏఐసీసీ ఆదేశాల మేరకు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్రను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో పాదయాత్రగా వెళ్లి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్గుల గ్రామం నుండి హేమాజీపూర్ గ్రామం వరకు ఉన్న బీటీ రోడ్డు మరమ్మతులకు రూ. 1 కోటి 62 లక్షలు అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లకు రూ. 45 లక్షల 50 వేలు మంజూరు చేయించామన్నారు. భవిష్యత్తులో హేమాజిపూర్ నుండి పెద్దరేవల్లి వరకు బీటి రోడ్డు, బూర్గుల నుండి హేమాజీపూర్ వరకు డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హేమాజీపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఆగిపోయిన గ్రామపంచాయతీ, కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బిల్డింగ్ తండా, కోయిలకుంట తండా, నేలబండ తండా, లింగారం, గాంధీ పాలెం గ్రామాలలో పాదయాత్ర సాగింది. గాంధీ పాలెంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# విద్యా నిధి పథకం అద్భుతం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని అభినందించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ డయాగ్నొస్టిక్ సెంటర్‌కు భూమి కేటాయించాలని గవర్నర్‌కు ఎమ్మెల్యే వినతి
- అధునాతన భవన నిర్మాణానికి సహకరిస్తామని హామీ



గవర్నర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విద్యానిధి పథకం అద్భుతంగా ఉందని, పేద విద్యార్థులకు పథకంతో మేలు జరుగునుందని ఎమ్మెల్యే నిర్ణయాన్ని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దయాగ్నొస్టిక్ సెంటర్‌కి భూమి కేటాయించి అధునాతన భవన నిర్మాణానికి – మిగతా4లో..

## ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు పొడిగింపు

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఎల్ ఆర్ ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 30 వరకు అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిషోర్ జిఓ ఎంఎస్ నెం.182ను జారీ బుధవారం జారీ చేశారు. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎస్ఆర్ఎస్ ఫీజును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. తాజాగా ఆ గడువును ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కావున అందరు ప్లాట్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు వీరోచితమైన పోరాటం చేసిన వీరుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసముందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమరయ్య జయంతి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన దొడ్డి – మిగతా4లో..


# అన్నదాతలపై.. పిడుగు

- పదరలో ఇద్దరు మహిళలు మృత్యువాత
- మానవపాడు, వడ్డేపల్లిలో మరో ఇద్దరు..
- కరెంట్ కాటుకు చెదురుబావి తండాలో ఇద్దరు బలి
- నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల్లో విషాదచాయలు
- ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల ఉరుములతో వర్షం



మృతి చెందిన వ్యవసాయ కూలీ మహిళలు,





మృతి చెందిన రైతు బోయ చిన్న వెంకటేశ్వర్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అలంపూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతోపాటు అన్నదాతల కుంటుంబాలను పిడుగు బలితీసుకున్నది. పదర, మానవపాడు,వడ్డేపల్లిలోని వేర్వేరు ప్రాంతాల్లో పొలాల వద్ద వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన నలుగురు పిడుగుపాటుకు గురై మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకున్నది. ఇదిలా ఉండగా అచ్చంపేట మండలం చేదురుబావితండాలో విద్యుదాఘాతానికి గురై ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో తండాలో విషాద చాయలు అలుముకున్నాయి.

నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షంలో పిడుగు పాటుకు గురై ఇద్దరు రైతు మహిళా కూలీ సుంకరి సైదమ్మ (40), గాజుల వీరమ్మ (55)లు అక్కడికక్కడే మృతి చెందగా మరో మహిళ సుంకరి లక్ష్మమ్మ గాయపడిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పదర మండల పరిధిలోని కోడోనిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు మండల కేంద్రంలోని ఓ రైతు పొలంలో వేరుశనగ తీసేందుకు కూలీపని నిమిత్తం వెళ్లారు.మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షం కురియడంతో మహిళా కూలీలు పనులు ముగించుకొని పొలం నుండి ఇంటికి బయలుదేరగా మార్గ మధ్యంలో ఒక్కసారిగా భారీ ఉరుము మెరిసి పిడుగు పడటంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో మహిళ సుంకరి లక్ష్మమ్మ తీవ్ర గాయాల పాలు కావడంతో సమీప వ్యవసాయ పొలాల్లోని రైతులు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందడంతో కోడోనిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీంతో గ్రామంలో మృతుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. కూలీ పనులు చేసుకొని జీవించే మహిళా కూలీలు మృతి చెందారని, వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు కోరారు.

**పిడుగుపాటుకు పాడి రైతు మృతి**

**గద్వాల జిల్లా మానవపాడు మండలం చంద్రశేఖర్ నగర్‌లో ఘటన**

**అల్లంపూర్ :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం చంద్రశేఖర్ నగర్ గ్రామ శివారులో గురువారం మధ్యాహ్నం పిడుగుపాటుతో ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పాడి రైతు బోయ చిన్న వెంకటేశ్వర్లు 42 గ్రామ శివారులో పశువులను మేతకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పశువులు నేత మేస్తుండగా భారీ ఉరుములు మెరుపులతో రావడంతో పాడి రైతు బోయ చిన్న వెంకటేశ్వర్లు మీద పిడుగు పడింది. ఈ సంఘటనలో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్నూల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. అదేవిధంగా వడ్డేపల్లి మండలం బుడమర్సు గ్రామం ఎస్సీ కాలనీకిచెందిన మహేంద్ర అనే యువకుడు గేదెలను కాయడానికి వెళ్లి పిడుగుపాటుకు గురై మృతిచెందాడు.

### విద్యుదాఘాతానికి ఇద్దరు యువ రైతులు మృతి

కోతకొచ్చిన పంటకు సాగు నీరు అందించేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన అచ్చంపేట మండలం చెదురుబావి తండాలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, తాండ వాసులు తెలిపిన కథనం మేరకు... కాట్రావత్ లుక్యా, మూడావత్ కుమార్‌లకు కొంత వ్యవసాయ భూమి ఉంది. రోజు మాదిరిగానే బుధవారం సాయంత్రం ఇద్దరూ కలిసి గ్రామ సమీపంలోని తమవ్యవసాయ పొలానికి వెళ్లారు. అక్కడ పొలానికి నీళ్ల పారించేందుకు మోటార్ స్విచ్ ఆన్ చేయగా అది పనిచేయలేదు. దీంతో ఇద్దరు కలిసి బావిలోని మోటార్‌కు ఉన్న విద్యుత్ తీగను సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ బావిలో పడటంతో విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు వ్యక్తులు రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు. చివరికి గురువారం ఉదయం బావిలో చూడగా వారి మృతదేహాలు కనిపించాయి. దీంతో బాధిత కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అచ్చంపేట పోలీసులు పేర్కొన్నారు.



మృతి చెందిన యువ రైతులు

**పలువురు నాయకుల పరామర్శ**

విద్యుత్‌ప్రమాదంలో ఒకేతాండకు చెందిన ఇద్దరువ్యక్తులు మృతి చెందడంతో తాండలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబ సభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించి మనోధైర్యం కల్పించి ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.

# వరి ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వరి ధాన్యం (సన్న రకం) కొనుగోలుకు సంబంధించి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. అయితే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, సన్నాలకు బదులు దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర పౌర సరఫరాలశాఖ సంస్థ ఆధ్వర్యంలో రబీ 2024,25కుగాను వరి ధాన్యం కొనుగోలు పై గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని సంబంధిత శాఖల అధికారులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా రైతాంగానికి లబ్ధి చేకూర్చాలని ఆమె సూచించారు. కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో, రూల్స్, గైడ్ లైన్స్‌ను అందరూ అమలు చేయాలన్నారు. ఇది సీఎం జిల్లా అని, అధికారులంతా సమన్వయంతో పని చేసి కొనుగోళ్లలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లు దొడ్డు రకం వడ్లు వేర్వేరు కౌంటర్లలో కొనుగోలు చేసి, వేరు వేరు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

రిజిస్టర్‌లలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొన్ని కోట్ల నిధులను కేటాయించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తోందని, ఈ విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు. వెంటనే జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ఫ్లెక్సీలు, తేమను కొలిచే యంత్రాలు, రిజిస్టర్లు, ముఖ్యంగా ట్యాబ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎలా తీసుకురావాలో వ్యవసాయ శాఖ అధికారులు చూసుకుంటారని, కేంద్రంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా గైడ్ లైన్స్ ప్రకారం వడ్లను కొనుగోలు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి చాలా సమస్యలు ఉంటాయని,కానీ వాటన్నింటినీ సమన్వయంతో పరిష్కరించుకుంటూ జిల్లా రైతాంగానికి మనం మేలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం ట్రాన్స్ పోర్ట్ పరంగా సమస్యలు ఎదురైనట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సారి అలాంటి సమస్యలు ఏమి లేకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలా కాకుండా కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడితే మనం ఫెయిల్ అయినట్లే అని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు తనిఖీ చేసినా నిబంధనల అమలు కనిపించాలన్నారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు ఆమె సూచించారు. మన జిల్లా రైతులకే మనం మేలు చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో తమ పాన్‌గల్ మండలంలోనే అత్యధికంగా వరి సాగు అవుతుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అనేక పథకాలు అమలు చేస్తుందని, 500 బోనస్ ను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాలలో రెండు బ్యానర్లు ఏర్పాటు చేసి, సన్న దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే తేమశాతం పరిశీలించిన తర్వాత నిర్వాహకులు గన్ని బ్యాగులను ఇస్తారని, అక్కడే తూకాలు చేయిస్తారని – మిగతా4లో..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

**గద్వాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను సమర్థంగా మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం గద్వాల్ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పురుషుల, మహిళల వార్డులు,ఐసీయూ,పిల్లల విభాగం, రేడియాల జీ ల్యాబ్,అత్యవసర చికిత్స విభాగం, ఫిజియోథెరపీ కేంద్రం,ఆసుపత్రిపరిసరాలు తదితర విభాగాలను సందర్శించి,అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యు.డి.ఐ.డి సదరం క్యాంప్ కోసం స్థలాన్ని పరిశీలించి, నిర్మాణ ఖర్చు, అంచనా వ్యయం, అవసరమైన పరికరాల వివరాలు తెలుసుకున్నారు. లే అవుట్ మ్యాప్, అప్లికేషన్ వివరాలను సమీక్షించి, 21 వైకల్యాల ప్రామాణిక పరికరాల జాబితా, సివిల్ మౌలిక సదుపాయాల వివరాలతో నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.రేడియాలజీ ల్యాబ్‌లోని సీటీ స్కాన్, ఎక్స్ రే,మ్యామోగ్రఫీ,ఈసీజీ, 2డి ఎకో, ఫిజియోథెరపీ తదితర విభాగాలను పరిశీలించి, మెషీన్ల పని తీరు, అందుబాటులో ఉన్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సీటీ స్కాన్ యంత్రాన్ని తక్షణమే ప్రారంభించేందుకు అవసరమైన సాంకేతిక, మౌలిక వనరులు సమకూర్చాలని,నిరంతర విద్యుత్‌సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా వైద్యఆరోగ్యఅధికారి ద్వారా మ్యామోగ్రఫీ వంటి సేవలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డాక్టర్ల హాజరు ఖచ్చితంగా సమయానికి ఉండాలని, ప్రతి నెలా డాక్టర్ల హాజరు వివరాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఆసుపత్రిలో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. క్యాసువాలిటీ వార్డులోని అవుట్ పేషెంట్, రిఫరల్ రిజిస్టర్లు పరిశీలించి, రోగులకు ఆసుపత్రిలోనే అన్ని సేవలు అందేలా, ఇతరత్రా ప్రాంతాలకు రిఫరల్స్ తగ్గించేలా చూడాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో రోగులు, తమ కుటుంబ సభ్యులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు తగిన బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేసి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



సిటీ స్కానింగ్ ను పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు, సూపర్డెంగ్ ఇందిర

ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డి.యం.హెచ్.ఓ సిద్దప్ప ,హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇందిర, టీ.ఎస్.యం.ఐ.డి.సి ఈ.ఈ జైపాల్ రెడ్డి, ఏడీఏ రమేశ్ బాబు, వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాంబు బెదిరింపు కలకలం



కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బాంబు తనిఖీ చేస్తున్న డాగ్ స్క్వాడ్ బృందం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాంబు బెదిరింపు సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో బాంబు ఉందని అధికారులకు సమాచారం రావడంతో అప్రమత్తమైన అధికారులు డాగ్ స్క్వాడ్ ద్వారా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో తనిఖీ నిర్వహించారు. వివిధ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయాలకు వచ్చిన ప్రజలను వెళ్లిపోవాలని అధికారులు సూచించారు. దీంతో అధికారులు, ప్రజలందరు కలెక్టర్ ప్రాంగణం ఖాళీ చేసి దూరంగా వెళ్లడంతో డాగ్ స్క్వాడ్ తనిఖీల్లో ఎలాంటి బాంబు లేకపోవడం ద్వారా తమకు వచ్చిన సమాచారం అబద్ధమని అధికారులు తెలియజేశారు.

# ఈ నెల 7వ తేది నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలను తెరవాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేది నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలను తెరవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐ.కె.పి కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలు, ఏపిఎంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యం కొనుగోలు 202425 సన్నాహక, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాసంగిలో వరి పంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి రూ. 2320లు, సాధారణ రకానికి రూ.2,300ల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్‌కు రూ.500 ప్రభుత్వం బోనస్ ప్రకటించడం జరిగిందని.ఈ రబీలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను ప్రభుత్వ ఆదేశాల అనుసరించి ఐకెపిద్వారా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల ఏప్రిల్ 7వతేదీన ధాన్యం కొనుగోలు – మిగతా4లో..

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అలవర్చుకోవాలి



దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, జిల్లా అధికారులు

**గద్వాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. గురువారం జిల్లా ఎనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను కలెక్టరేట్ లో నిర్వహించారు. అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్యాయాన్ని ఎదురించేందుకు దొడ్డి కొమురయ్య పోరాట తెగువ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని సరోజ, తహశీల్దార్ మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ప్రారంభం



హెల్ప్ డెస్క్ ను ప్రారంభిస్తున్న శ్రీ పాదు

**ఆత్మకూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రాజు యువ వికాసం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీపాద హెల్త్ డెస్క్ ప్రారంభించారు. ప్రభుత్వం రాజు యువ వికాసం పథకానికి సంబంధించి దరఖాస్తులు చేసుకునేందుకు మీసేవ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలంటూ సూచించిన నేపథ్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అదనపు భారం పడుతుందని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోనే ఉచితంగా దరఖాస్తులను స్వీకరించేందుకుగాను హెల్ప్ డెస్క్ ను ప్రారంభించినట్లుగా శ్రీపాద తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో నేరుగాని మీసేవ కార్యాలయంలో గాని దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించేందుకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఎంపీడీఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీరాంరెడ్డి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యమందించడం ప్రభుత్వ లక్ష్యం



దేవరపల్లి గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల ద్వారా పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని మఖ్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తులసిరాజు యాదవ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్,మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా తదితరులు వెల్లడించారు. ఈ మేరకు మఖ్తల్ నియోజకవర్గం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని దేవరపల్లి, పిన్నంచర్ల గ్రామాలలో గురువారం సున్న బియ్యం పంపిణీ పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు సన్న బియ్యం అందించి నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లుగా వారు తెలిపారు. గతంలో పేదలకు దొడ్డ బియ్యం అందించడం మూలంగా నాణ్యమైన ఆహారం లభించేది కాదని ప్రస్తుతం ఎంత ఖర్చునైనా భరించి ప్రభుత్వం పేదలకు ఉచితంగా నాణ్యమైన భోజనాన్ని అందించే ఏర్పాటు చేయడం శుభసూచాకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఐటియు మండల కన్వీనర్‌గా బాలగౌడ్

**వీపనగండ్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) వీపనగండ్ల మండల కన్వీనర్ గా బాలగౌడ్ ఎన్నుకున్నట్లు వనపర్తి జిల్లా సిఐటియు కన్వీనర్ మండల రాజు తెలిపారు. సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 17 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఇందులో సభ్యులుగా ఆశన్న, బాలకృష్ణ చారి ,రంగస్వామి, సుగుణ భాయ్, రామన్ గౌడ్, సువర్ణ, రాధ, రాణి, దర్గయ్య, ఆంజనేయులు, శ్రీను, విజయ్, ఈశ్వరయ్య, మధు, నీరజ, రాధ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించి పరిష్కారం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని వారు అన్నారు.

## మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలి

**ఊర్కొండ నిందితులను కఠినంగా శిక్షించాలి**



దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

**పానుగల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** సమాజంలో మహిళలు విద్యార్థినిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ చట్టాలను ఏర్పాటు చేయడం వరకే పాలకుల విధి కాదని అమలు చేయాల్సిన బాధ్యత కూడా పాలకులదే అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ దోషులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం నిందితుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మహేష్,గిరిబాబు,శివ,గణేష్,సాయి,పంచాయతీ కార్యదర్శి నందకిషోర్, సిపిఎం నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేత

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాల మాదన్‌పల్లి, మక్తల్ మండలం ప్రధానోపాధ్యాయురాలు సహదేవి పుట్టినరోజు సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులకు మరికల్ మండలంలోని ప్రాథమిక పాఠశాల గాజులయతండలో వేసవి కాలం కావడంతో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందించారు. ఒక బాటిల్ 500 రూపాయలు విలువ కలిగిన రెండు పాఠశాలలకు కలిపి 160 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్, జక్లేర్ జిల్లా పరిషత్ పాఠశాల జిహెచ్ఎం చంద్రకళ, మక్తల్ మండల మాజీ పిఆర్‌టియు అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, మరికల్ మండల పిఆర్‌టియు అధ్యక్షులు నవీన్ కుమార్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు బహిరంగ సభలు నిషేధం**



ఎస్పి రావుల గిరిధర్ (ఫైల్)

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** శాంతి భద్రత ల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, ఏప్రిల్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశా లు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్ర మాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జనసమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# లైంగిక దాడులపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి : జిల్లా ఎస్‌పి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు

**గద్వాల,ఏప్రిల్3 ప్రభాతవార్త:**లైంగిక దాడులపై ధైర్యంగా పోలీస్‌లకు ఫిర్యాదు చేయండని, మన పిల్లలను రక్షించుకోవడం మన బాధ్యతని జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు అన్నారు. పాఠశాలలు, కళాశాలలో నిత్యం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. భరోసా సెంటర్ అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు అన్నారు. వేదింపులు, హత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు భరోసాకేంద్రం ద్వారా అందిస్తున్న మెడికల్, న్యాయసలహా,వైద్యం,కౌన్సిలింగ్,సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు సత్వరమే అందించాలన్నారు. అలాగే వేదింపులకు గురైన బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు భరోసా లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రములో సేవలు అందిస్తున్న భరోసా సెంటర్ యొక్క విధి విధానాలు, లక్ష్యాలు, ఉద్దేశ్యం అంశాలపై జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ హాల్ నందు పోలీస్ అధికారులతో, భరోసా సెంటర్, అనుబంధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల కురక్షణగా పిల్లలపై జరిగే లైంగిక దాడుల నివారణ, నిరాదారణకు, దాడులకు గురైన మహిళలకు, బాలలకు అండగా ఉండాలన్నారు. ఎలోప్మెంట్, హత్యాచారం, బాలలపై లైంగిక వేదింపులు, దాడులు లాంటి కేసులు నమోదు అయినప్పుడు బాధితులను భరోసా సెంటర్ కు వెంటనే పంపించి స్టేట్మెంట్ రికార్డ్ చెయ్యాలన్నారు. ప్రతి కేసుకు, ఫిర్యాదుకు భరోసా ఆన్లైన్ నంబర్ ఇవ్వాలన్నారు. అక్కడ మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట బాధితులకు కల్పించడంతో పాటు కేసు ముగిసే వరకు సపోర్ట్ పర్సన్, లీగల్ అడ్వైసర్ అందుబాటులో ఉంటూ బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉండాలనీ ఎస్పీ అన్నారు. బాధితులకు నేషనల్ మినరల్ ఫండ్ ద్వారా చదువు, వైద్యం ఇతర అవసరాలను సైతం తీర్చడం జరుగుతోందన్నారు. స్థానిక హాస్పటల్ సహాయంతో ఇన్ పేషెంట్ విభాగం ను ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. భరోసా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలని మానవ అక్రమ రవాణా, పిల్లల పై లైంగిక దాడులను నివారించాలని అన్నారు. భరోసా సెంటర్ నిర్వహణలో పోలీస్, లైన్ డిపార్ట్మెంట్స్ శాఖల రోల్ ను తెలియజేశారు. భరోసా సెంటర్ కు సంబంధించి పోక్సో యాక్ట్ చట్టం లో కేసు నమోదు అయినప్పుడు భరోసా సెంటర్ లో బాధితుల స్టేట్మెంట్ రికార్డ్ చేయడంతో పాటు ఎస్ఓపి ను అనుసరించి పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేసే క్రమంలో టెక్నికల్, ఇతర ఏవిడెన్స్ లను కలెక్ట్ చేసి పకడ్బందీ గా చార్జిషీట్ వేయడం ద్వారా నిందితులకు శిక్షా పడేందుకు అవకాశము ఉంటుందనీ అన్నారు. జిల్లా లో మహిళలు, బాలికలు, బాలల పై లైంగిక దాడులు అరికట్టేందుకు మనమందరం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొంటూ బాధ్యతగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఎస్పీ వై మొగులయ్య, ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సిఐ లు రవి బాబు, టంగుటూరి శ్రీను, టాటా బాబు, అప్ రేచల్ సంజన, డి డబ్ల్యూ ఓ సునంద, సీ డబ్ల్యూ సీ, ఛైర్ పర్సన్ సహ దేవుడు, భరోసా ఇంచార్జి ఎస్సై స్వాతి, సీ డబ్ల్యూ సీ మెంబర్ శైలజ, డీసీపీఓ నరసింహ, ఎల్ సీ పి ఓ శివయ్య, ఆర్ ఎంఓ వృశాలి, ఎన్ జీ ఓ ఎస్ సాయి కుమార్, గిరిబాబు, సఖి సెంటరు ఇంచార్జి శోభ, భరోసా కో ఆర్డినేటర్ శివాని, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, ప్రొబేషనరీ ఎస్సైలు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మెంబర్ కెవియన్ రెడ్డి**



ఉప్పునుంతలలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న కెవిఎన్ రెడ్డి

**ఉప్పునుంతల,ఏప్రిల్3 ప్రభాతవార్త:**నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మెంబర్ కెవి ఎన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు.గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మి వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు విక్రయించే పరిస్థితి ఉండేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పై దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభం చేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబీ హటావో, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయ కరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మెంబర్ కె వియన్‌రెడ్డి,కల్వకుర్తి వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు,మాజీఎంపీపీ తిప్పర్తి అరుణా నర్సింహారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, చారగొండ మాజీ జడ్పిటిసి వెంకట్ గౌడ్, తహసీల్దార్ ప్రమీల, మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్, రేషన్‌డీలర్లు పాపిశెట్టి కుమారస్వామి,సింగిల్ విండో డైరెక్టర్లు సూరం నారాయణరెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, కొత్త పెద్ద జంగిరెడ్డి,సూరం వెంకట్ రెడ్డి,సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు),పాతుకుల రామచంద్రయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి




విద్యార్థులు తీసుకోవలసిన కోర్సులపై అవగాహన సదస్సును నిర్వహించిన ఉపాధ్యాయులు

**పానుగల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** విద్యార్థులు తాము తీసుకునే నిర్ణయాలపై భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయడంతో సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆదిశగా విద్యార్థులు పయనించాలని లిటిల్ స్టార్స్ కరస్పాండెంట్ కాలం ఆంజనేయులు, ప్రిన్సిపల్ శేఖర్ యాదవ్‌లు అన్నారు.బుధవారం పదవతరగతి చివరి పరీక్ష అనంతరం విద్యార్థులను ఉద్దేశించి “నీ పయనం ఎటువైపు“అనే అంశంపై విద్యార్థులు తీసుకోవలసిన కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా పోటీ ప్రపంచమని ,విద్యార్థులు కూడా దానికి దీటుగా పోటీపడి చదవాలని పిలుపునిచ్చారు. మారుతున్న ప్రపంచంలో విద్యా ఉపాధి అవకాశాల్లో పెద్ద ఎత్తున మార్పులు వస్తున్నాయని, దానికి అనుగుణంగా విద్యార్థులు ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకుని సవరించుకొని ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు పెట్టిన ప్రతి పైసా వృధా కాకుండా ప్రతినిమిషాన్ని ఉపయోగించుకోవాలని కాలమే విద్యార్థులకు పెట్టుబడి కావాలని తెలియజేశారు. గణితం ప్రపంచాన్ని శాసిస్తుందని సాధ్యమైనంతవరకు మ్యాథ్స్ కోర్సుని తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఏ ఒక్క నిమిషం తప్పుడు నిర్ణయం తీసుకున్నా అది జీవితం పై ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. అలాగే కార్పొరేటీ కరణ ప్రైవేటీకరణ వచ్చిన తర్వాత ఉపాధికి గ్యారెంటీ లేకుండా పోయిందని విద్యార్థులు తమలో దాగి ఉన్న నైపుణ్యాలను, కళలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. చదువుల్లో ర్యాంకుల కోసం పరిగెత్తడమే కాకుండా క్రమశిక్షణలో కూడా ర్యాంకు సాధించాలని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు స్వామి, నరేష్ ,వెంకటస్వామి ,బీరయ్య ,బాలరాజు, కురుమయ్యలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**జైబాపు, జైభీమ్, జైసంవిధాన్‌ను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి**

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,**

**జిల్లా ఇన్చార్జీ అరవిందకుమార్ యాదవ్**




మాట్లాడుతున్న అరవింద్ కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** జిల్లాలో యువజన కాంగ్రెస్ విభాగాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంఛార్జ్ అరవింద్ కుమార్ యాదవ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ దేశవ్యాప్తంగా జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నదని, దీనిని యువజన కాంగ్రెస్ ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఏఐసీసీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి విజయవంతం చేయాలని కోరారు. హెచ్‌సీయు విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డిని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ ఆవేజ్ ఆహ్మద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శివంత్ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాసుయాదవ్, ఆయా అసెంబ్లీ అధ్యక్షులుసల్మాన్,శ్రీకాంత్‌రెడ్డి,లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్,సంజీవరెడ్డి,సలావుద్దీన్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాయువజనకాంగ్రెస్ సమావేశం అంతకుముందు పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్యక్షులు మ హమ్మద్ అనేజ్ ఆహ్మద్ అధ్యక్షతన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జీ అరవింద్ కుమార్ యాదవ్ జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్‌తోపాటు జిల్లాలోని అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఆధ్యక్షులు, మండలాల ఆధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీని కలిసిన పెబ్బేరు ఎస్సై**

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను పెబ్బేరు పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యుగంధర్ రెడ్డి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ పెబ్బేరుకు బదిలీపై వచ్చారు. పెబ్బేరు ఎస్సైగా పనిచేసిన హరిప్రసాద్‌రెడ్డి వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆయన ప్రజలను కోరారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

**రూ.9.90 లక్షలు ఆదాయం**



శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు చేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా కొలవబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపును గురువారం నిర్వహించారు. వైకుంఠ నాథుని దర్శించు కునేందుకు తరలివచ్చిన భక్తజనం కానుకల రూపేనా హుండీలో వేసిన నగదును దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్‌రెడ్డి సమక్షంలో లెక్కించారు. రూ.9 లక్షల90వేల 934 హుండీ ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భారతమ్మ,ఉంద్యాల శేఖర్, కమలాకర్, భాస్కరాచారి, నాగరాజు,చక్రవర్ధన్ రెడ్డి,రాములు,భక్తులు వెంకటేశ్వర్‌రెడ్డి,అర్చకులు వెంకటయ్య,సత్యనారాయణ, అనంత విజయ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి, మల్దకల్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణి లక్ష్మి చెక్కులను ఆడపడుచులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను మహిళలు వృధా చేయకుండా అవసరానికి నియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, నాయకులు ఉరుకుందు,భాస్కర్‌రెడ్డి,నవీన్‌రెడ్డి,చంద్రశేఖర్,నారాయణ, యుగంధర్ గౌడ్, టిచర్ గోవిందు, మల్లేష్ గౌడ్, నర్సింహులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**గద్వాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బీసీ ఉద్యోగుల సంఘం 2025 సంవత్సర నూతన డైరీ ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అందరూ సమన్వయంతో కలిసి, మెలిసి పనిచేస్తే జిల్లా అభివృద్ధి చెందుతదన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏ ఓ నరేందర్, గద్వాల ఎమ్మార్వో మల్లికార్జున్ డిటిలు శివకుమార్, అజిత్ కుమార్, నాగేష్, లింగేశబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభం




అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అనూరాధ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రక్షిత మహిళా సొసైటీ వారి ఆధ్వర్యంలో గురువారం అచ్చంపేట పట్టణంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, సిబిఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డా.చిక్కుడుఅనురాధ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రక్షిత మహిళ సొసైటీ అధ్యక్షురాలు జయమ్మ, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, గంగాపురం రాజేందర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్,కౌన్సిలర్ సునీతశ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, లచ్చునాయక్, తిరుపతయ్యగౌడ్, చింతల రాజగోపాల్,కుందా మల్లికార్జున్, రక్షిత మహిళా సొసైటీ సభ్యు రాండ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై విధులకు ఆటంకం

**ముగ్గురిపై కేసు నమోదు**

**బాలానగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని హేమాజీపూర్ గ్రామంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు గురువారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్రలో భాగంగా బిల్లింగ్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని కోయిలకుంట తండాలో విధులు నిర్వహిస్తున్న బాలానగర్ ఎస్సై లెనిన్‌తో ముగ్గురు వ్యక్తులు దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించారు. ఈ ఘటనలో పాల్యావత్ లక్ష్మణ్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రజలను రక్షించే రక్షక బటులతోనే దురుసుగా ప్రవర్తించడం, విధులకు ఆటంకం కలిగించడం పట్ల పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు. అలాంటి వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఆత్మకూర్ వాసికి ఉగాది పురస్కారం

**ఆత్మకూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి చెందిన నవాకాంత్ కు రాష్ట్రస్థాయిలో కాలిగ్రఫీ ఆర్టిస్ట విభాగానికి సంబంధించి ఉగాది పురస్కారం లభించినట్లుగా ప్రభాతవార్తకు తెలిపారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని గరుడపాటి హనుమంతరావు కళావేదికలో జరిగిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రచయిత న్యాయవాది సాంబమూర్తి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాన్ని అందుకున్నట్లుగా ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహిం చాను అన్న ఉగాది పురస్కారాలకు సంబంధించి విశ్వాసనామ సంవత్సరానికి సంబంధించి కారిగ్రఫీ ఆర్టిస్టు విభాగంలో రాష్ట్ర స్థాయి పురస్కారం లభించినట్లుగా ఆయన తెలిపారు. ఆత్మకూరు వాసుకి కాలిగ్రఫీ విభాగంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం లభించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## కన్నుల పండుగగా విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం స్థాపన

**వంగూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా సువర్చలాసిహిత అంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట, ధ్వజస్తంభం స్థాపన కార్య క్రమం, సకల దేవతలకు ప్రతి రోజూ అభిషేకాలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు దేవాల యం చైర్మన్ ముత్యాల విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విగ్రహం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమలు భజనలు కీర్తనలు కోలాటాలు నిర్వహిస్తామని చెప్పారు. భక్తులకు మధ్యాహ్నం తీర్థం బోజన ప్రసాదాలు వితరణ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్‌రెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, లక్ష్మారెడ్డి, దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేస్తున్న దృశ్యం

## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 3 ప్రభాత వార్త :** మండలంలోని లాల్‌కోటలోని ప్రభుత్వ జడ్పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న మహేష్ (16) మార్చి 19న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళాడు. మార్చి 28న చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని పాఠశాల జిహెచ్ఎం, మండల విద్యాధికారి మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబమైన మహేష్ కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఎంఈఓ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య, రాజశేఖర్, శ్రీనివాస్, సిఆర్పి విజయసింహ, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు రాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

## ప్రతి మొక్కను సంరక్షించాలి : ఏపీఓ

**వెల్దండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** గ్రామాలలోని వననర్స రీలలో పెంచుతున్న ప్రతి మొక్కను సంరక్షించాలని ఏపీఓ ఈశ్వర్‌జీ అన్నారు. వెల్దండ మండలంలోని తిమ్మినోనిపల్లి, కంటోనిపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను పరిశీలించడంతో పాటు నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌జీ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట మొక్కలకు సరైన సమయంలో నీరు అందించాలని, వర్షాకాలం నాటికిమొక్కలను అందించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**మద్దూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దమ్‌గన్‌పూర్ గ్రామం నుంచి సుద్ద బండ తండా, లక్ష్మీపూర్ వరకు గురువారం కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఎల్లవేళలా పనిచేస్తుందని ఏ విధంగా ప్రతి ఊర్లో రోడ్లు వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుల్ల నరసింహ, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఇబ్రహీం, యూత్ కాంగ్రెస్ యువజన నాయకులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

### -రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి

**కల్వకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహర భద్రతకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇటీవల తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు మంజూరు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని రేషన్ షాప్‌లో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిన్‌రెడ్డి హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయాలని చూస్తుంటే ప్రభుత్వంపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యేల సమక్షంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాపాలనను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి హజరైన కేవీఎన్‌రెడ్డిని పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాఘవేందర్‌రెడ్డి, తహసీల్దార్ సునీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేవీఎన్‌రెడ్డి

## నేడు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక కార్యక్రమం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం టీసాట్ ఛానల్‌లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. పరీక్షలు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉన్నత విద్యా ఎంపికల గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్, ఇంటర్మీడియట్, ఐటీఐ, పారామెడికల్, అగ్రికల్చర్, డిఫెన్స్ కోర్సులు, ఇతర వృత్తిపర కోర్సుల గురించి నిపుణులుసమగ్రంగా వివరించనున్నారు. విద్యార్థులు తమసందేహాలను ప్రత్యక్ష ప్రసారంలో అడిగి, నిపుణుల నుంచి స్పష్టమైన మార్గదర్శకత్వం పొందే అవకాశం ఉంటుంది. ప్రసార సమయం నేడు శుక్రవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఛానల్ టీషాట్ నిపుణ్, టీషాట్ వి ద్యవిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ భవిష్యత్తు కోసం సరైన విద్యా మార్గాన్ని ఎంచుకోవాలని విద్యాశాఖ వారి నుంచి సూచించడం జరిగింది.

## నేడు మండల కేంద్రానికి ఎమ్మెల్యే జిఎంఆర్ రాక

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రానికి రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రేషన్ దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## రాజీవ్ యువ వికాసంపై అవగాహన కల్పించాలి

**ఉప్పునుంతల, ఏప్రిల్3 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకంపై పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి నాగేందర్ సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అదనపు(లోకల్ బాడీ) కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. గ్రామాలలో ప్రజలకు సమాచారం అందే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అట్టి కాపీలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న కాపీలను సమర్పించే విధంగా అవగాహన కల్పించాలని, ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 వరకు పొడగించినట్లు గ్రామాలలో ప్రచారం చేయాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారి నాగేందర్‌తో పాటు ఎంపిడిఓ మోహన్ లాల్, మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి నాగేందర్

# సన్న బియ్యం పంపిణీ



సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

## సన్న బియ్యం పథకం పేదలకు వరం

● ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

**బిజినేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** సన్న బియ్యం పథకంతో పేదలకు ప్రతిరోజు పండగే నని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు మంగళూరు గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో పాటు సన్న బియ్యం పథకం ప్రారంభించి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకు వస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా పేదలకు సమృద్ధిగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్టు కలెక్టర్ వివరించారు. రేషన్ షాపులలో తెల్లకార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న చౌకధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్నరకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి పలువురు గ్రామస్తులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ సురేష్ కుమార్, తహసిల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కథలప్ప, డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, ఏవో నీతిరెడ్డి, నాయకులు మిద్దె రాములు, మలిశెట్టి వెంకటస్వామి, అమృత్ రెడ్డి, తిరుపతయ్య, రాగి మధుసూదన్ రెడ్డి, బంగారిపర్వతాలు, ముక్తార్‌పాషా, నజీర్, భూపాల్, నరేందర్‌గౌడ్, మిద్దె శ్రీకాంత్, సురేష్, డీలర్లువెంకటేష్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

**వెల్దండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని రీతిలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శమని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెర్క రాజశేఖర్, కేశమల్ల కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రవీందర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొయ్య లపుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంతో పాటు చొక్కానపల్లి, కొట్ర, పెద్దాపూర్, చెర్కూర్, బొల్లంపల్లి గ్రామాలలో రేషన్ దుకాణాలలో తెల్లా రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, నాయకులు రషీద్ ఎర్ర శ్రీను ముదిరాజ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భారతి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు తాండ్ర జంగయ్య, నాగరాజు గౌడ్, కృష్ణయ్య,



చాగాపురంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

కృపా నందం, ముదిగొండ రమేష్ ఉన్నారు.

**ఇటిక్యాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలోని తెల్లకార్డు దారులకు ఇకనుండి రేషన్ షాప్‌ల ద్వారా ప్రభుత్వం ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం పంపిణీ చేస్తుందని వాటిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని చాగాపురం. కోదండపురం గ్రామాలలో రేషన్ షాపుల ద్వారా తెల్ల కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి హాజరై లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. చాగాపురం నుండి శాంతినగర్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన గ్రామస్తులు మండల కేంద్రం ఇటిక్యాల రైల్వే స్టేషన్ నుండి చాగాపురం, రామాపురం, శాంతి నగర్ వరకు దాదాపు 18 కిలోమీటర్ల మేర ఉన్న బీటి రోడ్డు పూర్తిగా పాడైపోయిందని వాహనాలపై వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతు న్నామని పాడైపోయిన బీటి రోడ్డును నిర్మిం చాలని చాగాపురంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి వచ్చిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దృష్టికి గ్రామస్తులు తెచ్చారు. అలాగే పలువురు మహిళలకు పింఛన్లు రావడంలేదని ఓ కాలనీలో తాగునీటి సౌకర్యం ఇబ్బందులు ఉన్నా యని కూడా ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల య సంస్థ చైర్మన్ నీళ్ల శ్రీనివాసులు సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి, తాహ సిల్దారులు వీరభద్రప్ప, నరేష్, ఆర్ఐలు మదన్ మోహన్, శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, మాజీ సర్పంచులు గోవర్ధన్‌రెడ్డి, కుమ్మరి నడ పన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటన్న, డీలర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు..

**దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ : కాంగ్రెస్ నాయకులు**

దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోనే ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో గ్రామీణ ప్రాంతాలలోని తెల్ల కార్డుదారులకు రేషన్ షాప్‌ల ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం చేపట్టినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు రుక్మానందరెడ్డి. పార్టీ ముఖ్య నాయకులు జయచంద్రరెడ్డి, మద్దిలేటి యాదవ్, రామచంద్రారెడ్డి, కొప్పుల ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉదండాపురం, పెద్దదిన్నె, మునగాల, నక్కలపల్లి గ్రామాలలో తాహసిల్దార్ వీరభద్రప్ప, ఆర్ఐ మదన్ మోహన్, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానం దరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు జయ చంద్రరెడ్డి, రామచంద్రారెడ్డి, కొప్పుల ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మెడికల్ మద్దిలేటి యాదవ్, మాజీ ఎంపిటిసి సోమిరెడ్డి, రాజకుమార్, అశోక్, రంగారెడ్డిల ఆధ్వర్యంలో ఆ గ్రామాల డీలర్లతో కలిసి పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అలాగే శివనంపల్లి, గోపల్ దిన్నె గ్రామాలలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్, జూని యర్ అసిస్టెంట్లు అలీ భాష రఘు, గ్రామాల డీలర్లతో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చారని తెల్ల కార్డులోపేరు ఉన్న ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.



పెద్దదిన్నెలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వీరభద్రప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మూసాపేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలం పోల్కంపల్లి గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని గురువారం మండల అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లాంచనంగా ప్రారంభించారు. పౌరసరఫరాల చౌకదార దుకాణంలో గ్రామ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బండ వెంకటేశ్వర రెడ్డి, మదనాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్, నిజలాపూర్ రాంచందర్, తిమ్మాపూర్ సురేష్, నసులయి యాదయ్య, దినివీ భాస్కర్, కిష్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్, గ్రామ కార్యకర్తలు బైకని శ్రీనివాసులు, బొడ్డు నర్సిములు, మాల నాగయ్య, తప్పేట మన్యం, రవి, రాఘవేందర్, సాయిలు, కురుమూర్తి, తిమోజీ, బాలకృష్ణ, అంజి, గుడిబండ వెంకటయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ: రేషన్ సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

**భూత్పూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని పలు గ్రామాల్లోని రేషన్‌షాపుల్లో గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి బీపీఎల్ కార్డుహోల్డర్లకు సన్న బియ్యం పంపిణీ చేశారు. మండలంలోని తాటిపర్తి, కొత్తమొల్గర గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ చేసిన అనంతరం కేఎస్ఆర్ మాటాడుతూ ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవేశాల మేరకు గురువారం తాటిపర్తి, మొల్గరలలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు కేసిరెడ్డి తెలిపారు. కొత్తమొల్గర కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌గౌడ్, కుమ్మరి తమ్మన్న, శ్రీను, మహేష్, సాయి, చిల్లా రఘురెడ్డి, నిజామ్, చవుకుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని గురువారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ గోపాల్, మాజీ ఉప సర్పంచ్ నర్సి రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యకులు కోట్ల మధుసుధన్ రెడ్డి, యువ జన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకర్, కోటకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, గ్రామ పంచాయతీ మాజీ కోఆప్షన్ నెంబర్ యాదగిరి హాజీ, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నవీన్, బొల్లు రాము, మంగలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** గురువారం నవాబ్‌పేట్ మండల పరిధిలోని కూచూరు గ్రామంలో ప్రమీల చౌకధర దుకాణంలో పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొని రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం అందించడం జరిగింది. మండలం గ్రామ పంచాయతీ పరిధిలో చౌకధరల దుకాణాల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, సర్దార్ సంతోష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సామేల్, పట్లోళ్ల సాయి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పిట్టల లాలూచిట్టి, రాజు, పడమటివెంకటయ్య, బుగ్గ రాములు, డీలర్ ప్రమీల, కృష్ణయ్య, బొంకూరు మల్లేష్ పాల్గొన్నారు.







## జానంపేట రామసముద్రం చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

● చెరువు రికార్డులు పరిశీలించి లోకాయుక్తకు పూర్తి నివేదికను సమర్పిస్తాం

● రేషన్ కార్డు దారులు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**శ్రీరంగాపూర్, ఏప్రిల్3 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని జానంపేట రామసముద్రం చెరువు కు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. శ్రీరంగపురం మండల పరిధిలోని జానంపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లోకాయుక్తకు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం నాడు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరింటెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన జానంపేట గ్రామ రైతులు, పిటిషన్ దారులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.



సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

**రేషన్ కార్డుదారులు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి...**

పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. గురువారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్నబియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇరిగేషన్‌సూపర్డెంట్ ఇంజనీర్‌శ్రీనివాస్, సిసెక్షన్ సూపరింటెండెంట్ కిషన్, శ్రీరంగాపూర్ డిప్యూటీ తహసిల్దార్ అనురాధ, గ్రామస్తులు, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్3 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వ్యాప్తంగా గంజాయి, కల్తీ కల్లు నిర్మూలనకు సంబంధించి అవగాహన కల్పించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తరఫున ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు గురువారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన గంజాయి, కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ మాట్లాడుతూ యువత ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా గంజాయి విక్రయం లేదా కల్తీ కల్లు తయారీ, సరఫరా, వినియోగానికి పాల్పడినట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడును. మత్తుమందుల వ్యసనాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ, బుచ్చయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జగన్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

## లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి

**పెబ్బేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తా కరెంటు సబ్ స్టేషన్ సమీపంలో కొల్లాపూర్ వైపు నడుచుకుంటూ వెళుతున్న నాచహెల్లి గ్రామానికి చెందిన విష్ణు చారి, తండ్రి పేరు బాలకి ష్టన్నా, వయసు 57 సంవత్సరాలు, అతన్ని అదే దారిలో వెనకాల వైపు నుంచి ఎపి 39 యుసి 7200 నెంబర్ గల సిమెంట్ లారీ డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్త గా నడపడం వల్ల విష్ణు చారిని ఢీ కొట్టడం వల్ల అతని ఎడమ చెయి, ఎడమ కాలుకీ తీవ్ర రక్త గాయాలు, వెంటనే గాయపడిన వ్యక్తి ని 108 ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి కీ తీసుకెళ్లిన తర్వాత డాక్టర్ సూచన మేరకు గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్ళుతుండగా మార్గ మధ్యలో విష్ణుచారి చనిపోవడం జరిగింది. విష్ణు చారి కూతురు శైలజ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ షైక్ దాదా వలి కర్నూల్‌పై కేసు నమోదు చేసామని పెబ్బేర్ ఎస్సై యుగంధర్ రెడ్డి తెలియజేశారు.



## చోరీ సంఘటనపై కేసు నమోదు

**వెల్దండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండలంలోని చల్లపల్లి గ్రామంలో జరిగిన దొంగతనంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ మండలంలోని చల్లపల్లి గ్రామానికి చెందిన బండ్లరాములు తనవ్యవసాయ పొలంలో ఇల్లు కట్టుకొని అక్కడే నివసిస్తున్నాడు. అదే గ్రామంలో తన సోదరుడు కుమారుడి ఎంగేజ్మెంట్‌కు బుధవారం రాత్రి బండ్ల రాములు ఆయన భార్య వెళ్లారు. అదే రోజు అర్ధరాత్రి తన పొలంలోని ఇంటికి తిరిగి రాగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం మ్యాట్నీలు, బంగారం గొట్టాలు, నల్లపూసల దండ, కిలో వెండితో పాటు కొంత నగదు అపహరించకపోయినట్లు ఫిర్యాదు చేశారని, చోరీ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నమూనా భవన నిర్మాణానికి భూమి పూజ

**ఇటిక్యాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రూ. 5 లక్షల గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తుండగా ప్రజలకు అవగాహన కోసం మండల కేంద్రంలో కూడా ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇంటి నమూనాను నిర్మించేందుకు దాదాపు 2 నెలల క్రితం ముగ్గు పోయగా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో ఎట్టకేలకు గురువారం హౌసింగ్ శాఖ ఏఈ రతన్ నాయక్ ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, రామచంద్రారెడ్డి, మెడికల్ మద్దిలేటి, జయ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి, కొప్పుల ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రంగారెడ్డి, గుత్తే దారుడు జీవన్, సూర్యకాంత రెడ్డి, శాంతన్న తదితరులు రూ.5 లక్షల నిర్మించే ప్రభుత్వ ఇందిరమ్మ ఇంటి భవన నమూన నిర్మాణ పనులకు వారు భూమి పూజ చేశారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**నవాబుపేట, ఏప్రిల్3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో బాలాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ నవాబుపేట వారి ఆధ్వర్యంలో కొల్లూరులో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత మందుల పంపిణీ కూడా స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హర లింగం, వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసిరాం నాయక్, మహమ్మద్ ఖాజామైనోద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్, మండల మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, కొల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, జగన్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహచారి, మాజీ డిప్యూటీ సర్పంచ్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి జగన్ స్వామి, ఎస్ఎంసి మాజీ చైర్మన్, కిషోర్ నాయక్, రవి, అంజయ్య, పూర్ణయ్య, షాలయ్య, నాగరాజు, సాయిబాబా భరత్, చంద్రయ్య ఉమ్మడి గ్రామ పాడిరైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జై సంవిధాన్ జైభీమ్ పాదయాత్రలో చౌదూర్ నాయకులు

**నవాబుపేట, ఏప్రిల్3 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యకర్తలతో పాటు గురువారం జై సంవిధాన్ జై భీమ్ పాదయాత్ర మండల పరిధిలోని చౌదూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు ఆసిఫ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టినట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపి అగ్రనేత అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ మండల నవాబుపేట మండలం రాజాపూర్ మండల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర కొనసాగిస్తున్నారు.

## సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించిన కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి అబుబాకర్

**భూత్పూర్,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ కార్యదర్శి భూత్పూర్‌కు చెందిన అబుబాకర్ సిద్ధిఖీ గురువారం గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని గాంధీజీ నివసించిన సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించారు.అహ్మదాబాద్‌లో జరిగే కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలకు హాజరు కానున్న నేపథ్యంలో అబుబాకర్ సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించి గాంధీజీ విగ్రహం వద్ద బాపూజీ గాంధీ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**మహ్మదాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఉమ్మడి గండీడ్ మండల పరిధిలో కొమిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మహమ్మదాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం 7:20 నిమిషాల సమయంలో కొమిరెడ్డిపల్లి నుంచి గండీడ్ మధ్యలో మురుంబాయి శ్రీనివాస్ రెడ్డి పొలంకు సమీపంలో నేషనల్ హైవే రోడ్డుపైన తన పని ముగించుకొని ఇంటికి వెళ్లడానికి వేచి చూస్తున్న మాల్కాడి వెంకటయ్య తండ్రి భీమయ్య (58) కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని ఏదో గుర్తుతెలియని వాహనము ఢీకొట్టగా అతను తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించడం జరిగినది. ఈ విషయంలోఅతనికొడుకు అయినమల్కాడి మల్లేష్ దరఖాస్తుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

## భక్తిశ్రద్ధలతో వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం

**బిజినేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. శ్రీ శనీశ్వర దేవస్థాన ఆలయ ప్రధాన అర్చకులు గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి వేదమంత్రాలు చారణ మధ్య మహా రుద్రాభిషేకం, కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కూచుకుళ్ల వంశీయులు విక్రంరెడ్డి, శ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి మహన్యాస పూర్వక విశేష ద్రవ్యాలతో రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. పూర్వ కాలం నాటిపురాతన వీరభద్ర స్వామిని సేవించడం ఎంతో పుణ్యఫలితం అన్నారు. వీరభద్ర స్వామికి అభిషేకించిన మానవునికి శారీరక మానసిక ఆరోగ్యం విశేషంగా ప్రాప్తిస్తుందన్నారు.ఆత్మ స్థైర్యంతో పాటు, ఇతి బాధలు,మానసిక బాధలు, తొలగిపోతాయన్నారు. ఆరోగ్యం కుదుట పడుటకు వీరభద్ర స్వామిని విశేషంగా పూజించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గవ్వ మఠం ఉమ్మయ్య శాంతి కుమార్, గ్రామస్తులు వీరేశేఖర్, చంద్రయ్య రాజన్న, శంకర్, గోపాల్ రెడ్డి, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## పూలే విగ్రహావిష్కరణ కోసం నీలం మధుకు ఆహ్వానం

**బిజినేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బిజినపల్లి పూలే విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు చిట్కుల్ గ్రామంలో నీలం మధు ముదిరాజ్ కలిసి 9వ తేదీన విగ్రహావిష్కరణకు ఆహ్వానించారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడని నీలం మధు కమిటీ సభ్యులతో గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే అన్నారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆహ్వానించిన వారిలో అంతటి రాజేందర్ గౌడ్, మంగి విజయ్, తుమ్మల అల్లోజీ, ప్రొఫెసర్ మల్లికార్జున్, మారేపల్లి శంకర్ గౌడ్, గంగన మోని శివ, రఘుబాబు ,సిద్దుల శివ, గంగారం శ్రీను, ఇదురంభాగ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## విద్యా నిధి పథకం అద్భుతం

మొదటి పేజీ తరువాయి భాగం..

చేయూత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి రెడ్‌క్రాస్ సంస్థరాష్ట్ర చైర్మన్, కార్యదర్శులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. మహబూబ్‌నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఎన్నో సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ ప్రజలకు ఆపత్కాలంలో సేవ అందిస్తూ, తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువ రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి,అవసరమైన వారికి అందజేస్తుందని, మహబూబ్ నగర్ పట్టణంలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్ కోసం అధునాతన భవనం అవసరం ఉందని గవర్నర్‌కు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సేవలు అమోఘం అని, పేద ప్రజలకు చేస్తున్న సేవలను ఇలాగే కొనసాగించాలని, రెడ్ క్రాస్‌సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్ కుఅధునాతన భవన నిర్మాణానికిఅవసరమైన భూమి కేటాయింపు చేయుటకు సహకరిస్తానని ఆయన ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. అనంతరం మహబూబ్ నగర్ విద్యా నిధి గురించి ఎమ్మెల్యేని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యా నిధి ఉద్దేశాలు, విద్యార్థులకు విద్యా నిధి వలన కలిగే ప్రయోజనాలు గురించి ఆయన ఎమ్మెల్యేతో చర్చించారు. విద్యాభివృద్ధికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న కృషినిఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్ కోసం అధునాతన భవన నిర్మాణానికి అన్ని విధాలా సహకరిస్తామని గవర్నర్ హామీ ఇచ్చారన్నారు. అందుకు గవర్నర్‌కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ అజయ్ మిశ్రా, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, రాష్ట్ర ఇసి సభ్యులు రమణయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

మొదటి పేజీ తరువాయి భాగం..

కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొరల దురాగతాలను ఎదిరించిన గొప్పవీరుడు దొడ్డి కొమురయ్య అని, వరంగల్ జిల్లాలో మామూలు సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆద్యుడయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను విడిచిపెట్టి ఆయన ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర, జడ్పి సీఈఓ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేది నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలను తెరవాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. గత ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గుర్తించిన లోపాలన్నింటిని రబీ ధాన్యం సేకరణ సందర్భంగా సరిచేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎక్కడ తప్పులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది అందుబాటులో వుండాలని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, సంబంధిత శాఖల సిబ్బంది ఎల్లప్పుడూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వద్ద సిద్ధంగా ఉండాలని, కొనుగోలు కేంద్రంలో సన్న రకం ధాన్యం నింపే గోనె సంచులను ఎర్ర ధారంతో, దొడ్డు రకం ధాన్యం నింపు సంచులను ఆకు పచ్చ దారంతో కుట్టాలని అన్నారు. రైతుల చేతికి గోనే సంచులను నేరుగా అందచేయవద్దని అన్నారు. ఐకెపి వాళ్లు అంటే మంచిగా పని చేస్తారని ప్రభుత్వానికి ఒక నమ్మకం ఉందని, దాన్ని నిలబెట్టేలా పని చేయాలని, ఐకెపి మహిళలతో మరిన్ని ఎక్కువ సెంటర్లను ఓపెన్ చేసేలా మీరు పనిచేయాలని,వడ్లు కొనుగోలు సమయంలో రైతులనుండి వచ్చే వడ్ల తేమ శాతాన్ని పరిశీలించాలని, గత సీజన్ బోనస్ లు అందరికీ వచ్చాయని, ఎవరికి పెండింగ్ లేదని, గోన సంచులను మంచిగా ఉన్న వాటిని మాత్రమే తీసుకోవాలని, చిరిగిన వాటిని తీసుకోకుండా జాగ్రత్త వహించాలని తిరిగి ఇచ్చే సమయంలో తీసుకున్నప్పుడు ఎలా ఉందో అలానే రిటర్న్ చేయాలని, అప్పుడే మీ కమిషన్ మీకు కరెక్ట్‌గా వస్తుందని కలెక్టర్ ఐకెపి మహిళలకు సూచించారు. ఏప్రిల్ ఏడో తేదీ సోమవారంనుండి కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్‌రావు, డీఎస్ఓ వెంకటేష్, డిఆర్డిఓ నర్సింహులు, అడిషనల్‌డిఆర్డిఓ జోజప్ప,సంబంధిత శాఖలఅధికారులు,ఐకెపిమహిళలు సిబ్బంది హాజరయ్యారు.

## వరి ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

చెప్పారు. కేంద్రాలలో 500 బస్తాలు నిల్వ కాగానే లారీలను తెప్పించుకొని ఆ బస్తాలను లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. అవగాహన సదస్సులో అర్థం కాని విషయాలు ఏమైనా ఉంటే మళ్లీ శాఖ పరంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, ఆర్టీవో మేఘా గాంధీ, డిఆర్డిఓ మొగులప్ప తమ తమ శాఖలకు సంబంధించిన విషయాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్ నాయక్, డిసిఓ శంకరాచారి, డిఎమ్ఓ బాలామణి, స్థానిక మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామరగిద్ద విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, ఐకెపి అధికారులు, ఏవోలు, ఏఈఓ లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

◆ భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్‌రెడ్డి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్3 ప్రభాతవార్త:** నారాయణపేట నియోజకవర్గంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు అందించడంతో పాటు, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేటనియోజకవర్గంలో పని చేస్తున్న విలేకరులు ఎలాంటి ఆదాయం లేకుండా నిస్వార్థంగా పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గప్రజల అభివృద్ధితో పాటు,జర్నలిస్టులసంక్షేమమే ధ్యేయంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్లాట్లు ఇచ్చే విధంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తున్నామని తెలిపారు. దీనితోపాటు నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఎప్పటికి ఎప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.నియోజకవర్గంలో చదువుకు దూరమైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం, పేదల వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయంతో పాటు దేవాలయాల వద్ద నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



ప్రెస్‌క్లబ్‌కు టీవీ, కుర్చీలు అందజేస్తున్న దృశ్యం

త్వరలో స్థల సేకరణ చేపట్టి జర్నలిస్టులందరికి వీలైనంత త్వరగా ఇండ్ల స్థానాలను అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**పేట ప్రెస్ క్లబ్‌కు టీవీ, కుర్చీల అందజేత:** నారాయణపేట జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్‌కు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె. రాజ్ కుమార్ రెడ్డి ఎల్ఈడి టీవీ, 30 కుర్చీలు, ఫ్యాన్ ను అందజేశారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఎల్ఈడి టీవీ, కుర్చీలు, ఫ్యాన్ అందజేయడం పట్ల భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ రెడ్డికి జర్నలిస్టులందరు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్‌రెడ్డి,రుద్రారెడ్డి, తిప్పన్న,శివరాజ్,నరసింహనాయుడు, వై.సంతోష్,హనుమంతు,అశోక్, నందకుమార్,చామకూర నగేష్, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులులొట్టి శ్రీను,సంజీవ్‌ముదిరాజ్‌తో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

**ఫోక్సో యాక్ట్ 2012లో కట్టినమైన శిక్షలున్నాయి : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని**

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని గిరిజనుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోక్సో చట్టం అనేది అత్యంత కఠినమైన చట్టమని ఇది 2012లో అమలులోకి తెచ్చారని. ఈ కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల నుండి జీవిత ఖైదీ కూడా పడే అవకాశం ఉందని అన్నారు. బాల్యవివాహాలు గ్రామాలలో ఇప్పటికీ జరుగుతున్నాయని ప్రతిరోజు నాలుగు వేలకు పైగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సర్వేలలో తెలుస్తుంది. విద్యాహక్కు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి తెలియ జేయడంతో పాటు త్వరలో లీగల్ సర్వీసెస్ క్లబ్బును ఈ పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.బాలానగయ్య చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, జి ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, గిరిజన పాఠశాల విద్యార్థినిలు, సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది స్వాతి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్షన్లతో వస్తున్న జిపిఓలకు సర్వీసుపరమైన అభద్రత వద్దు

**గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం**
**రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు భారీ ఎత్తున పదోన్నతులు**
**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జెఏసి చైర్మన్ వి. లచ్చిరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యోగ జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురి కావాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరిగింది. సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చినట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు ఉంటాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.రాష్ట్రంలో రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులకు భారీ ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులులభిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించి రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

**క్షేత్రస్థాయికి రెవెన్యూ సేవలు:** వాస్తవానికి గతంలో తెలంగాణ ప్రాంతంలో రెవెన్యూ వ్యవస్థ గ్రామ సచివాలయ కేంద్రంగా ఉండేదని, భూ రికార్డులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే ఉండేవన్నారు. రైతులకు ఏ భూ సమస్య వచ్చినా గ్రామ స్థాయిలోనే పరిష్కారం అయ్యేదని, కానీ ఎన్టీఆర్ ప్రభుత్వంలో రెవెన్యూ పరిపాలన సంస్కరణలతో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను మండల కేంద్రాలకు మార్చారన్నారు. తదనంతరం రాజశేఖర్ రెడ్డి మళ్లీ గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించారన్నారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన భూసంస్కరణలతో ఏకంగా భూ సమస్యల పరిష్కార వేదిక జిల్లా కేంద్రానికిచేరడంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. అయితే తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మళ్లీ గ్రామీణ స్థాయి రెవెన్యూ వ్యవస్థ క్రమంగా బలోపేతం అవుతుందని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు:** దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులనుచిన్నాభిన్నం చేసిందన్నారు.ఉద్యోగులుగా ఉన్న భార్యా భర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్ల వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు గతంలో కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టం2025తో పునరుద్ధరణ జరిగిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్‌పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, మహబూబ్‌నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, నారాయణ పేట్ అడిషనల్ కలెక్టర్ బెంజ్ శాలం, ఆర్డీవో ఈ. నవీన్,డిప్యూటీ కలెక్టర్ అరుణారెడ్డి,ఉమ్మడి జిల్లా పరిధిలోని తహసీల్దార్లు, టీజీటీఏ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గాస్సీరామ్, ఇబ్రహీం, రమేష్ రెడ్డి, జిలానీ, వీరభద్రప్ప, నరేందర్, శ్రీకాంత్, కృష్ణయ్య, నాగర్‌కర్నూల్ తబితా, వెంకటేష్, టీజీఆర్ఎస్ఏ నాయకులు శ్రీనివాస్, దేవేందర్, చైతన్య, శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మీకాంత్, ప్రశాంత్, రమేష్, రాములు, కరుణాకర్, కిరణ్ కుమార్, బాలరాజు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్‌కు నేషనల్ యూత్ అవార్డు

**కల్వకుర్తి, ఏప్రిల్3 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్‌కు భారత దేశంలో యువతకు అందించే అత్యుత్తమ నేషనల్ యూత్ అవార్డును ఢిల్లీ పార్లమెంట్‌లో భారత యువజన మరియు క్రీడా సర్వీసులు శాఖ క్యాబినెట్ మంత్రి మన్సుఖ్ మండవియా చేతుల మీదగా ప్రధానం చేశారు. 2022-23 సంవత్సరానికిగాను దేశంలో 12మంది యువతకు అందించిన అవార్డులో శివకుమార్‌కు చోటు లభించడంతెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పలువురు అభినందనలు తెలిపారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోను కలిపి నేషనల్ యూత్ అవార్డు శివకుమార్‌కే అవార్డు రావడం మరో విశేషమన్నారు. శివ కుమార్ గత 13 సం॥లుగా పర్యావరణ, యువత చైతన్యం, నిరుపేదలకు అందించిన సేవలు, వ్యవసాయంలో రైతులకు శివ అగ్రి క్లినిక్ సోషల్ మీడియా ద్వారా అందించిన కృషి, సామాజిక చైతన్యంపై అనేక కార్యక్రమలు, అవయవధానం వంటి కార్యక్రమలను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. పార్లమెంట్‌లో శివ కుమార్‌కు అవార్డు ప్రధానం కార్యక్రమంలో తన సేవలను అందరి ముందు ప్రస్తావిస్తూ ఘనంగా అవార్డు అందించారు. శివ కుమార్‌కు అవార్డు ప్రధానం చేసిన వారిలో యువజన క్రీడా సర్వీసులు శాఖ సహాయ మంత్రి రక్షా ఖాడ్సే, అధికారులు తదితరులు అందజేశారు.

## మద్దూర్‌లో భారీ వర్షం.. ఆనందంలో రైతన్నలు

**మద్దూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో గురువారం రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి దాదాపు గంటసేపు వర్షం రావడంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఆనందంలో మునిగిపోయారు. వరి చేలకు ఈ వర్షం వలన కొద్దిగా ఊరట లభిస్తుందని ఈ సందర్భంగా రైతన్నలు సంతోషపడుతున్నారు.

## ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

**అలంపూర్, ఏప్రిల్3 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్, ఉండవల్లి, మానవపాడు, శాంతినగర్, ఐజ పరిసర ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అలంపూర్‌లో దాదాపు 30 నిమిషాల పాటు వర్షం కురిసింది. అయితే అకాల వర్షం కురుస్తుండటంతో కల్లాల్లోని మిర్చి, పొగాకు రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు.

## వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ : కేసు నమోదు

**తెలకపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వృద్ధురాలు మెడలో నుంచి గుర్తు తెలియని దుండగుడు మెడలో ఉన్న బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బి.నరేష్ అందించినవివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్ద పల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు తూముల వెంకటమ్మ (75) తన కుమారుని కూతురు శైలజను అదే గ్రామానికి ఇచ్చి వివాహం చేయగా వారి ఇల్లు గ్రామంలోని పెద్దూరు బాటకు దూరంగా ఉండడంతో మనవరాలి కుమారునికి ఆరోగ్యం బాగా లేనందున తాను ఈనెల 2న తన మనవరాలు కుమారున్ని చూడడానికి ఉదయం 11 గం.లకు వెళ్లి చూసి మరల తన ఇంటికి మధ్యాహ్నం1:30 గంట సమయంలో వస్తుండగా గ్రామంలోని స్మశాన వాటిక దగ్గరికి వచ్చేసరికి గుర్తు తెలియని కారులో వచ్చిన వ్యక్తి వృద్ధురాలి మెడలో ఉన్న తులంపావు బంగారు గొలుసు లాక్కొని పారిపోయినట్లు ఎస్సై తెలిపారు. బాధితురాలు గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.నరేష్ తెలిపారు.

## బైక్ కవర్‌లో ఉంచిన నగదును ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు

**మక్తల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బ్యాంకులో నుంచి నగదు విత్ డ్రా చేసుకొని బైకు ట్యాంక్ కవర్లో పెట్టగా గుర్తు తెలియని దుండగులు నగదు ఎత్తుకెళ్లిన ఘటన మక్తల్ పట్టణంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. మాగనూరు మండలంలోని నేరడగం గ్రామానికి చెందిన నాగప్ప గురువారం మక్తల్ పట్టణంలోని సంగం బండ రోడ్డులో గల ఎస్బిఐలో రూ.1,50,000 నగదును విత్ డ్రా చేసుకొని బ్యాంకు ముందు నిలిపిన తన బైక్ ట్యాంక్ కవర్‌లో పెట్టాడు. అనంతరం పక్కనే ఉన్న జిరాక్స్ షాప్‌లోకి వెళ్లి వచ్చి చూసేసరికి బైకులో నుంచి నగదు మాయమైనట్లు గుర్తించాడు. చుట్టు పక్కల వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో మక్తల్ పోలీసులను ఆశ్రయించగా, ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

## నూతన ఎస్సైకి ఘన సన్మానం

**పెబ్బేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎస్సై యుగంధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీనాయకులు కలవడం జరిగింది. పెబ్బేరు మండల పట్టణ వివిధ గ్రామాల నాయకులు పట్టణ నాయకులు పెబ్బేరు ఎస్సై యుగేందర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకోవడం జరిగింది. ఎస్సై కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను మండల నాయకులను అందరూ పోలీసులకు సహకరించాలని ఏదన్న సమాచారం ఉన్న పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరడైనది న్యాయం వైపు నిలబడతానని ఎస్సై చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటష్ సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, వీరస్వామి నాయుడు, తోమాలపల్లి రాములు,రవీందర్ నాయుడు, యుగంధర్ రెడ్డిలక్ష్మణ్, శివసాయి, రామన్‌గౌడ్,డి వెంకటేష్, జహంగీర్, రణధీర్‌రెడ్డి, రామచంద్ర పాల్గొన్నారు.

## జాతీయ సేవా కార్యక్రమంలో ఎంవీఎస్ కళాశాల విద్యార్థులు

**భూత్పూర్,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు గోప్లాపూర్‌లో గడచిన రెండ్రోజుల నుంచి ఎంవీఎస్ ప్రభుత్వ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామంలోని ఇంటర్నల్ రోడ్ల శుభ్రం,డ్రైనేజీల పరిశుభ్రత,వీధుల్లో చెత్తా చెదారాల తొలగింపు వంటి చర్యలు చేపట్టి గ్రామస్తులచే ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు సుభాషిణి,స్వరూప, బాలరాజులతో పాటు గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు మేకల సత్యనారాయణ,తూము శ్రీనివాస్‌రెడ్డి,లాలూ నాయక్,రాములు,పట్నం శ్రీశైలం, ఎంకంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీ ఏప్రిల్ 30 వరకు..

**రాయితీతో ఫీజు చెల్లింపునకు మరో అవకాశం**

**పెబ్బేరుఏప్రిల్3 ప్రభాతవార్త:** లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును ప్రభుత్వం పొడిగించింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిషోర్ జిఓ 182 ను జారీ బుధవారం జారీ చేశారు. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25 రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కావున అందరు ప్లాట్ యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకొనుటకు తెలియజేయడమైంది.ప్రాపర్టీ టాక్స్‌పై ముందుగా చెల్లిస్తే ఐదు శాతం డిస్కౌంట్ తెలంగాణ రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరపు ఇంటి పన్ను మొత్తంలో 5 పర్సెంట్ రిబెట్ పొంది అవకాశాన్ని పెబ్బేరు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలియజేశారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ వర్ధంతి

**పెబ్బేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పెబ్బేరు భారతీయ జనతాపార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి పురస్కరించుకొని పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా పట్టణంలోని రేషన్ షాపు వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ఐదు కిలోల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కేజీ మాత్రమే పంపిణీ చేస్తుందని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్, రామకృష్ణ, రమేష్, వేణు, సర్వేశ్వర్ గౌడ్, దిలీప్ రెడ్డి, ల్యాబ్ శివ, అరుణ్, మోతె రఘు, కార్తీక్, శ్రీకాంత్, అరవింద్, గోవర్ధన్, శివ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**వెల్దండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు దేనికి సంకేతమని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కల్వకుర్తి నగర కార్యదర్శి అక్కి వంశీగౌడ్ అన్నారు. ముందస్తుగా వెల్దండ పోలీసులు అక్కి వంశీగౌడ్ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ హెచ్‌సీయూభూములను కాపాడేందుకుపోరాడు తున్న విద్యార్థులను వెల్దండ పోలీస్‌లు ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతమని వారు మండిపడ్డారు. విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుందని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదన్నారు.

**మక్తల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ఆక్రమణ చర్యలను ఖండిస్తూ సెక్రటేరియట్ ముట్టడికి వెళుతున్న తమను అక్రమ అరెస్టు చేసి ఉద్యమాన్ని ఆపలేరని పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ అన్నారు. సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొంటారని సమాచారంతో గురువారం తెల్లవారుజామున బి.భాస్కర్, అజయ్‌లను మక్తల్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను బడా బాబులకు కట్టపెట్టేందుకు ప్రభుత్వం సాహసించడం దుర్మార్గమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులు, మేధావులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

**రాజాపూర్,ఏప్రిల్3 ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ (హెచ్‌సియు) భూ వేలంను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఛలో హెచ్‌సియు కార్యక్రమానికి సిద్ధమవు తున్న ఏబీవీపీ నాయకులను గురువారం తెల్లవారుజామున పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆరోపించారు.ఈ సందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేందుకు ప్రభుత్వం బుల్డోజర్లతో అడవిని ధ్వంసం చేయడం శోచనీయమని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ వేలాన్ని ఆపివేయాలని, లేనిచోవిద్యార్థులు ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదన్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో అన్నగళ్ళ బాలరాజ్, ప్రశాంత్, పవన్ ఉన్నారు.